# శభాష్ సైదులు



కోదాడ, ఆగస్టు 14(దక్షిణాది ప్రతినిధి) సూర్యాపేట జిల్లా,కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ప్రపంచ రికార్డు గ్రహీత తమలపాకుల సైదులు 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 4 మిల్లీమీటర్ల ఎత్తు గల నువ్వుల గింజ సైజులో బియ్యపు గింజను చెక్కి జాతీయ జెండాను తయారు చేయడం జరిగింది .గతంలో ఆవగింజ పై జాతీయ జెండా, నువ్వుల గింజ పై జాతీయ జెండా ,పెన్సిల్ మనపై జాతీయ జెండా ,501 బియ్యపు గింజలపై జాతీయ గీతాన్ని రాయడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్



సూర్యాపేట: చివ్వెంల మండల పరిధిలోని మోదిన్ పురం గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్ తో పాటు వివిధ పార్టీలకు చెందిన 600 మంది కార్యకర్తలతో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేనారెడ్డి లు పార్టీ కడువా కాప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. అంతకుముందు మోది పురం నుండి నాయకులు, కార్యకర్తలు ట్రాక్టర్లు, ఆటోలు, మోటార్ సైకిల్ పై భారీ ర్యాలీ నిర్వహిస్తూ జిల్లా కేంద్రంలోని రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువత ఉన్నత చదువులు చదివిన వారికి పెద్ద పీట వేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దామోదర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో ఎంతోమంది యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ప్రోత్సాహించాలని గుర్తు చేశారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. పార్టీలో పాత నాయకులను ఐక్యం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరిన సగర ప్రసాద్కు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. పార్టీ బలోపేతం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సరైన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యువత భారీగా సభ్యత్వాలు తీసుకొని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎలిమినేటి అభినయం భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, చత్రు నాయక్, నాయకులు కొడితల వెంకన్న, బోళ్ల రమణమ్మ, మస్తాన్, కన్నం జానయ్య, ఎల్లా చారి, చెరుకు సుధాకర్, చీము వీరయ్య, చీమ సుధాకర్, భూక్య సైదా, పరిసయ్య, చిన్న వెంకన్న, శాంతి, నాగరాణి తో తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

వాయిస్ టుడే ఆగస్టు 14( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని జగదేవపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాట స్లీవరాజు అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులందరూ తమ సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల కాలానికి పైబడి ఎలాంటి ట్రాన్స్ఫర్స్ లేకుండా ఒకేచోట పనిచేస్తున్నామని, ట్రాన్స్ఫర్స్ తో పాటు ప్రమోషన్లు కూడా కల్పించాలని డిమాండ్ చేశారు.

## లాలిత్యం ఆసుపత్రిని ప్రారంభించిన మధుయాష్కీగౌడ్



ఎల్బీనగర్ ఆగస్టు 14 ( వాయిస్ టుడే) వనస్థలిపురం సుష్మ చౌరస్తా ఇందిరానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లాలిత్యం ఆసుపత్రిని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే వారి ఆదరణ పొందగలరని.. ఆ దిశగా ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు కృషి చేయాలని సూచించారు. గర్భిణీలకు, చిన్నపిల్లల వైద్యానికి ప్రత్యేకతగా ఏర్పాటుచేసిన లలిత్యం ఆస్పత్రి అన్ని విధాలుగా సక్సెస్ కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ వంశీ మోహన్, కొండోజు శ్రీనివాస్, మొరిశెట్టి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువులకుపై దాడులను ప్రతి హిందువు ఖండించాలి

**హిందువులారా మేల్కొనండి...**

**బంగ్లాదేశ్‌లోని హిందువులను కాపాడుకుందాం..**

**హిందు సంరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష**




వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను ఖండిస్తు బుధవారం హనుమకొండ చౌరస్తాలో హిందు సంరక్షణ సమితి అధ్యక్షులు బూర రాంచందర్ అధ్యక్షతన నిరసన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోనీ హిందువులకు పై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్క హిందువు ఖండించాలి అని పిలుపునిచ్చారు. మన పొరుగున ఉన్న దేశం బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ల అంశంపై మొదలైన నిరసన అదుపుతప్పి హింసాకాండగా, మత విద్వేషంగా రూపు దాల్చి చివరికి హిందూ వ్యతిరేక మారణకాండగా మారిందన్నారు. ఆ దేశ ప్రధాని రాజీనామా చేసినా ఈ అల్లర్లు తగ్గుముఖం పట్టడం లేదంటే, ఈ నిరసన వెనక మరొక కోణం దాగి ఉందన్న విషయం బయటపడుతున్నది అని తెలిపారు. ఏ హిందువులు 50 ఏళ్ల కిందట ప్రత్యేక బంగ్లాదేశ్ ఏర్పాటుకు అండగా నిలిచారో ఆ హిందువుల పైనే ఇప్పుడు బంగ్లాదేశ్లో దారుణమైన అత్యాచారాలు, హింసాకాండ, మారణకాండ గత కొన్ని రోజులుగా జరుగుతున్నయాని.. మానవత్వపు ఛాయలు ఏమాత్రం లేని ఛాందసవాద ముస్లింలు హిందువుల ఆస్తులు, హిందు మందిరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటూ ఉగ్ర దాడులు చేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్ ఇస్లామిక్ మత ఛాందసవాద శక్తుల ఈ ఘోర రాక్షస మూకదాడికి వేలాది మంది హిందూ స్త్రీలు అత్యాచారాలకు గురై, హిందువులు క్షతగాత్రులై, నిరాశ్రయులై, జీవచ్ఛవంగా మిగిలారు అని పేర్కొన్నారు. వందలాదిమంది హిందువులు శవాల కుప్పల అవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్లో ఇప్పుడు ఎక్కడ చూసినా రక్త మోడుతున్న బాధిత హిందూ స్త్రీ పురుషుల ఆర్తనాదాలే.... మంటల్లో కాలి బూడిదైన కష్టార్జితాన్ని చూసి, రక్షించండంటూ చేస్తున్న రోదనలు మిన్నంటుతున్నాయి అని, బంగ్లాదేశ్ మొత్తం ఇప్పుడు ఇస్లామిక్ అల్లరిమూకల చేతుల్లోకి వెళ్లిపోయిందని తెలిపారు. నిరసనల నెపముతో వారు హిందువులను వెతికి, వెతికి మరీ దారుణంగా హత్యలు చేస్తున్నారు అని తెలియజేశారు. సెక్యులరిజం పేరుతో హిందువులను మాత్రమే ద్వేషిస్తూ, అన్య మతాలపై అవధుల్లేని ప్రేమని కురిపించే మన దేశంలోని పలు రాజకీయ పార్టీలు, వాటి నేతలు మాత్రం ఈ పరిణామాలపై ఏ మాత్రం స్పందించక పోగా తమ నక్కజిత్తుల తోడేలు స్వరూపాన్ని బయట పెట్టుకుంటున్నాయి అని అన్నారు. ఈ పరిస్థితులలో హిందూ సమాజం తమ రక్షణకు తాముగా పునుకోవాలి అని, అందుకోసం ప్రపంచవ్యాప్తంగా హిందువులు ఏకం కావాలి అని పిలుపునిచ్చారు. ఈ నిరసన సభలో హిందు సంఘాల నేతలు సుదీర్ ఆర్య, బుచ్చిబాబు, గందే కృష్ణ, అర్సేనపల్లి విద్యాసాగర్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, న్యాయవాదులు చామర్తి ప్రభాకర్, సహోదర్ రెడ్డి,సురేష్,వాణి, విశ్రాంత ఉద్యోగులు అల్లం మల్లికార్జునరావు, మల్లారెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ నిరసన సభలో బిజెపి నాయకులు, వి.హెచ్.పి - భజరంగ్ దళ్ నాయకులు, న్యాయవాదులు, హిందూ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## దేశ సరిహద్దుల్లో - ముగ్ధంపూర్ వాసులు

వాయిస్ టుడే ఆగస్టు 14 ( సిద్ధిపేట జిల్లా ప్రతినిధి) నంగునూరు మండలం ముగ్ధంపూర్ గ్రామానికి చెందిన నలుగురు యువకులు దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో పనిచేస్తు%శీ%నొద్దుకు గాను సిద్ధిపేట జిల్లా బీజేపీ ఎక్స్ ఆర్మీ సెల్ కన్వీనర్ రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం ఆధ్వర్యంలో ఆ కుటుంబాలను సన్మానించడం జరిగింది. మంచి ఆర్థిక స్థోమత, సామాజిక పలుకుబడి కలిగి ఉన్న కుటుంబం అయినా జప ఐలయ్య -బుచ్చమ్మ దంపతుల చిన్న కుమారుడిగా జన్మించిన జాప స్వామి దేశానికి సేవ చేయాలనే సంకల్పంతో సైన్యంలో చేరిన అనతి కాలంలోనే రిపబ్లిక్ పరెడే లో పాల్గొని సిద్దిపేట జిల్లాకే వన్నె తీసుకొచ్చారు. గ్రామానికి చెందిన బత్తుల యాదయ్య- ఊర్మిళ దంపతులకు ముగ్గురు సంతానం లో ఇద్దరు కుమారులు శ్రీకాంత్ మరియు శ్రీనివాస్ ఆర్మీలో చేరి వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్నారు. ఇటీవల కేరళలో సంభవించిన వరదలలో చిక్కుకున్న ప్రజలను రక్షించడానికి రిస్క్ టీం లో సేవలందించారు శ్రీకాంత్, చిన్న కుమారుడు శ్రీనివాస్ జమ్మూ సెక్టర్ లో పనిచేస్తున్నారు. ఉగ్గి ఎల్లయ్య తారమ్మ దంపతుల ఏకైక కుమారుడైన తిరుపతి ఆర్మీలో చేరిన కొద్ది నెలల్లోనే తండ్రి మరణించినప్పటికీ మొక్కవోని ధైర్యంతో పంజాబ్ సరిహద్దు ప్రాంతం అయినా బట్టిండాలో పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఆర్మీ జవాన్ మాట్లాడుతూ ఆదర్శంగా తీసుకొని యువత చెడు వ్యసనాలకి అలవాటు పడకుండా తాము ఎంచుకున్న రంగంలో రాణించి ఈ దేశ అభ్యున్నతికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ మహ్మద్ షఫీ, నంగునూరు మండల బిజెపి అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ చక్రపాణి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు యాదమల్లు యాదగిరి,పోషయ్య,సతీష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పరమేశ్వర్ పి. లచ్చ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం: దాస్యం



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం.. పర్యావరణం కాపాడుదాం అని మాజీ ఛీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం అన్నమనేని మేఘాన్ష్ రావు జ్ఞాపకార్థం హంటర్ రోడ్ లోని ఏకశిలా వృద్ధాశ్రమంలో అభిషేక్ ఆధ్వర్యంలో వృద్ధులకు వినయ్ భాస్కర్ వస్తువులు పంపిణీ చేసి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేఘాన్ష్ రావు, అభిషేక్ ప్రతీ సంవత్సరం వందల సంఖ్యలో మొక్కలు నాటేవారని అన్నారు. పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని వినయ్ భాస్కర్ కోరారు. ప్లాస్టిక్ వస్తువులను పూర్తి వాడొద్దని ఆయన పిలుపునిచ్చారు. సమాజానికి ప్లాస్టిక్ పెను సవాలుగా మారనుందని, కలిసి కట్టుగా ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, నాయకులు పులి రజినీకాంత్, జోరిక రమేష్, కోటేశ్వర్ రావు, ముర్తజా, బుద్దె వెంకన్న, రఘు, ప్రణయ్, రాకేష్ యాదవ్, స్నేహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను బుధవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు ఎంపీ డా. కడియం కావ్య పూల మొక్కను అందజేసారు. అనంతరం కలెక్టర్ తో భేటి అయిన ఎంపీ హనుమకొండ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు మరియు కేంద్రం నుండి రావాల్సిన నిధులతో పాటు జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ తో ఎంపీ చర్చించారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 14) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పూసుగూడెం వద్ద హెలిప్యాడ్,పంప్ హౌస్,డెలివరీ పాయింట్ ఇతర పరిసర ప్రాంతాలలో భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు.అనంతరం బందోబస్తు నిమిత్తం అక్కడ విధులకు హాజరవుతున్న పోలీస్ అధికారులతో సమావేశమయ్యి వారికి కొన్ని సూచనలను చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎవరు కేటాయించిన ప్రదేశాలలో వారు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పి చంద్రభాను సీఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



## గడ్డమీది ముత్యాలమ్మ ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట పట్టణం లోని గుండ్లపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు,మాజీ ఎంపీటీసీ గడ్డమీది ముత్యాలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అంతిమ యాత్రలో పాల్గొని ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో పాటు యాదగిరిగుట్ట మండల కౌన్సిలర్లు,మండల,పట్టణ నాయకులు,తదితరులు ఉన్నారు.



## సింగారం మాజీ సర్పంచ్ బాలలింగయ్య నివాళు లర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట:రాజపేట మండలం సింగారం గ్రామ మాజీ సర్పంచ్ వంపు బాలలింగయ్య అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బాలలింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకీ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంట మండల కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలి: కలెక్టర్



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: డెంగ్యూ, మలేరియా,విషాహారానికి సంబంధించి అత్యవసరమైన మందులను స్టాక్ ఉంచుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం పరకాల లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో వార్డులలో ఉన్న పేషెంట్స్ తో ముఖాముఖిగా మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసరమైన మందులను తగినన్ని అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి మలేరియా, డెంగ్యూ జ్వరాలకు సంబంధించిన కిట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. జ్వరాలకు ఇక్కడే రాపిడ్ టెస్టులు నిర్వహించి వైద్యం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని అన్ని రిజిస్టర్లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్లేట్ లెట్ కౌంట్ ను తెలుసుకోవడానికి ఉపయోగించే యంత్రాన్ని ఏదైనా పి.హెచ్.సి నుంచి తెప్పించి ఇక్కడ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నారాయణ, డిఎం అండ్ హెచ్ఓ లలిత, ఆసుపత్రి సూపరిండెంట్ గౌతమ్ చౌహన్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.